ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక



## రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 3 | సంచిక: 355 | పేజీలు: 6 | వెల: రూ.3/- | శనివారం 4 ఏప్రిల్ 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి


## తెలంగాణను దక్షిణాసియా టెక్స్‌టైల్స్ క్యాపిటల్‌గా
# తీర్చిదిద్దడమే లక్ష్యం
## సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ హెచ్ఐసీసీలో ఆసియా టెక్స్‌టైల్స్ కాన్ఫరెన్స్-2026

ఉత్తమ వస్త్రాల రూపకల్పనలో భారత్‌కు గొప్ప చరిత్ర ఉందన్న సీఎం

టెక్స్‌టైల్స్ కేవలం పరిశ్రమే కాదు చేనేతలకు జీవితమని వెల్లడి



**హైదరాబాద్, ఏప్రిల్ 3 (ప్రభాత ఉదయం)**

2047 నాటికి తెలంగాణ దక్షిణాసియా టెక్స్‌టైల్స్ క్యాపిటల్‌గా తీర్చిదిద్దడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ హెచ్ సీసీలోని నోవాటెల్‌లో ఆసియన్ టెక్స్‌టైల్స్ కాన్ఫరెన్స్-2026లో పాల్గొన్న సీఎం టెక్స్‌టైల్స్ అనేది రాష్ట్ర ప్రజల డీఎన్ఏలోనే ఉందని అన్నారు. ప్రపంచంలోనే ఫిల్మ్ ప్రొడక్షన్ డెస్టినేషన్‌గా హైదరాబాద్ మారిందన్నారు.

ప్రజల డీఎన్ఏలోనే ఉంది : నాణ్యమైన వస్త్రాల రూపకల్పనలో భారత్‌కు గొప్ప చరిత్ర ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. టెక్స్‌టైల్స్ కేవలం పరిశ్రమే కాదని చేనేతలకు జీవితమని చెప్పారు. హైదరాబాద్ హైటెక్స్‌లో జరిగిన ఆసియన్ టెక్స్‌టైల్స్ కాన్ఫరెన్స్- 2026లో మంత్రులు శ్రీధర్‌బాబు, తుమ్మలతో కలిసి సీఎం పాల్గొన్నారు. టెక్స్‌టైల్స్ అనేది రాష్ట్ర ప్రజల డీఎన్ఏలోనే ఉ ఒదన్న సీఎం అనేక రంగాల్లో తెలంగాణ అగ్రగామిగా ఉ ఒదని వెల్లడించారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల వ్యవస్థగా మారడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పుకొచ్చారు. దక్షిణాసియా టెక్స్‌టైల్స్ క్యాపిటల్‌గా తెలంగాణను తీర్చిదిద్దుతామని ప్రపంచంలోనే ఫిల్మ్ ప్రొడక్షన్ డెస్టినేషన్‌గా హైదరాబాద్ మారిందని అన్నారు.

అంతర్జాతీయ స్థాయి ఉత్పత్తులు : చేనేతల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దఎత్తున సహకరిస్తోందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల చెప్పారు. చేనేతలకు తమ ప్రభుత్వం చేతినిండా పని కల్పిస్తోందని వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయి ఉత్పత్తులను తెలంగాణ నేతన్నలు ఉత్పత్తి చేస్తున్నారని ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. రాష్ట్రంలో గ్లోబల్ ఫ్యాషన్ కారిడార్లు నిర్మిస్తున్నట్టు చెప్పుకొచ్చారు.

తెలంగాణ రైజింగ్‌లో ..మిగతా 2లో



### ఇప్పటికిప్పుడు ఎన్నికలు పెడితే
# వందసీట్లు సాధిస్తాం

బిఆర్ఎస్‌లో ఇంటి గొడవలు

బిజెపిలో రాముడి రాజకీయం

ఈ రెండు పార్టీలకు తెలంగాణలో కాలం చెల్లింది

టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కమార్ గౌడ్

**మంచిర్యాల, ఏప్రిల్ 3 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ రాజకీయాలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో బీఆర్ఎస్ ఉనికి కోల్పోయిందని, బీజేపీకి రాష్ట్రంలో స్థానం లేదని ఆయన అన్నారు. మంచిర్యాల జిల్లా మందమర్రిలో కాంగ్రెస్ నేతలతో భేటీ అయిన ఆయన.. ఈ మేరకు ప్రతిపక్షాలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రతిపక్ష పార్టీలు ఎన్ని రకాల కుట్రలు పన్నినా.. కాంగ్రెస్‌పై ప్రజలకు ఎంతో నమ్మకం ఉ ంది. అందుకు ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలే నిదర్శనమని అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో కొంత కాలంగా అంతర్గత కలహాలు కొనసాగుతున్నాయి. కేసీఆర్ కుటుంబంలో విభేదాలు తారాస్థాయికి చేరుకున్నాయి. కవిత వేరు కుంపటి పెట్టుకోవడంతో బీఆర్ఎస్ పరిస్థితి రోడ్డున పడిందన్నారు. పార్టీలో కేటీఆర్, హరీశ్ రావు మధ్య ఆధిపత్య పోరు నడుస్తోంది. మాజీ సీఎం ..మిగతా 2లో

# కువైట్‌పై ఇరాన్ దాడి

చమురుశుద్ధి కర్మాగారంపై

డ్రోన్లతో విరుచుకు పడ్డ ఇరాన్

పెద్ద ఎత్తున మంటలు చెలరేగినట్లు కువైట్ ప్రకటన



**కువైట్ సిటీ, ఏప్రిల్ 3 (ప్రభాత ఉదయం):**

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు రోజురోజుకు తీవ్రమవుతున్నాయి. శుక్రవారం కువైట్ లోని ప్రధాన చమురుశుద్ధి కర్మాగారం మీనా అల్-అహ్మదిపై ఇరాన్ డ్రోన్లతో విరుచుకుపడింది. దీంతో ఆ ప్రాంతంలో భారీఎత్తున మంటలు చెలరేగినట్లు కువైట్ పెట్రోలియం కార్పొరేషన్ ప్రకటించింది. మంటలు అదుపు చేయడానికి అగ్నిమాపక సిబ్బంది కృషి చేస్తున్నారని పేర్కొంది. ఈ దాడిలో ఎటువంటి ప్రాణనష్టం సంభవించలేదని తెలిపింది. ప్రపంచంలోని అతిపెద్ద చమురు శుద్ధి కర్మాగారాల్లో మీనా అల్-అహ్మది ఒకటి. కువైట్ చమురు ఉత్పత్తికి ఇది చాలా కీలకం. మీనా అల్-అహ్మది కర్మాగారం నుంచి రోజుకు ..మిగతా 2లో

# కాంగ్రెస్‌పై రెండేళ్లలోనే ప్రజల్లో వ్యతిరేకత

రేవంత్ రెడ్డి దిగిపోవాలని కోరుకుంటున్నారు... మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



**జగిత్యాల, ఏప్రిల్ 3 (ప్రభాత ఉదయం):**

కాంగ్రెస్ పార్టీ భవిష్యత్ రానున్న రోజుల్లో ఊహించలేని పరిస్థితి ఎదుర్కొంటుందని కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జోస్యం చెప్పారు. తాను ఏ పార్టీలో చేరాలనేది కార్యకర్తల కోరిక మేరకే ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనకు విసుగొచ్చిన రాష్ట్ర ప్రజలు మార్పు రావాలి.. రేవంత్ రెడ్డి పోవాలనే ఆలోచన వచ్చిందన్నారు. జగిత్యాలలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రజల సంక్షేమంతో పాటు ప్రాజెక్టుల నిర్వహణ ప్రధాన అంశమని తెలిపారు. తెలంగాణకు జీవనాడి ప్రాణహిత జలాలను వాడుకోవడంలో నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని ఆయన తెలిపారు.

అభిమానుల ఆలోచనలకు అనుగుణంగా ఏ పార్టీలో చేరాలనేదానిపై నిర్ణయం తీసుకుంటానని జీవన్‌రెడ్డి తెలిపారు. కాంగ్రెస్‌ను వీడిన తర్వాత జగిత్యాలలో తొలిసారిగా నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ..మిగతా 2లో

### ఫీజు రియంబర్స్‌మెంట్ కూడా
# ఇవ్వలేని దుస్థితిలో ప్రభుత్వం

గిరిజనుల రిజర్వేషన్లు పెంచాం

తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చాం

బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు

**నారాయణపేట, ఏప్రిల్ 3 (ప్రభాత ఉదయం):**

గిరిజనులకు ఉన్న 6 శాతం రిజర్వేషన్‌ని 10 శాతానికి పెంచిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనతా ఆయనకే దక్కుతుందన్నారు. నారాయణపేట జిల్లా మద్దూరు మండలం బావోజీ జాతరకు మాజీ మంత్రులు హరీశ్ రావు, శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ..'లోక్ మసంద్ మహారాజ్ జాతరకు రావడం సంతోషంగా ఉంది. ఈ ప్రాంతానికి రూ.8 కోట్లతో బ్రిడ్జి వేయించింది మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి. ఈ దేవాలయ అభివృద్ధికి, గిరిజనుల అభివృద్ధికి కేసీఆర్ ఎంతో చేశారు. మా తండాలో మా రాజ్యం అంటే ఎవ్వరూ పట్టించుకోలేదు. తండాలను పంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్‌ది. అన్ని రంగాల్లో కేసీఆర్ వారికి రిజర్వేషన్లు తెచ్చారు. గిరిజనులకు ఇప్పుడు కాంగ్రెస్ చేసింది గుండు సున్నా. ఎస్సీ, ఎస్టీలకు డిక్లరేషన్ ఇచ్చి ..మిగతా 2లో





### మహిళా రిజర్వేషన్, ఎఫ్‌సిఆర్ఎ
# సవరణ బిల్లులపై చర్చ

మరో మూడు రోజులు పార్లమెంట్

16 నుంచి తిరిగి సమావేశాలు ప్రారంభం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 3 (ప్రభాత ఉదయం)**

మహిళా రిజర్వేషన్ల సవరణ బిల్లు, ఎఫ్‌సిఆర్ఎ సవరణ బిల్లు వంటి ముఖ్యమైన బిల్లులను ఆమోదింపజేసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ సమావేశాలను పొడిగించేందుకు ప్రయత్నిస్తోంది. గురువారం బడ్జెట్ సమావేశాల రెండో దశ ముగిసిన తరువాత పార్లమెంట్ నిరవధికంగా వాయిదా పడుతుందని భావించారు. అయితే, సభా కార్యకలాపాలు ముగిసిన తరువాత, ఈ నెల 16న ఉ దయం 11 గంటల వరకు సభ వాయిదా పడుతుందని అధికారిక ప్రకటన వెలువడింది. లోక్‌సభ, శాసనసభలలో సీట్లను పెంచేందుకు, మహిళా రిజర్వేషన్లను అమలు చేసేందుకు ఉద్దేశించిన రాజ్యాంగ సవరణ బిల్లులను ఆమోదించేందుకే ..మిగతా 2లో



### టిఆర్ఎస్ పేరు ఖాళీగా ఉంది..
# ఎవరైనా వాడుకోవచ్చు

జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు

స్కూల్ ఫీజుల నియంత్రణ చట్టం చేయాలి


2లో..

## తెలంగాణను దక్షిణాసియా టెక్స్‌టైల్స్ క్యాపిటల్‌గా

# తీర్చిదిద్దడమే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి...

పారిశ్రామికవేత్తలు భాగస్వామ్యం కావాలి, తాము ప్రపంచస్థాయి ఫ్యాషన్ కారిడార్లు, సర్క్యులర్ హబ్స్‌ను నిర్మిస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఎంత ఉత్పత్తి చేస్తామని అడగొద్దని ఎంత నాణ్యతతో వస్త్రాలు తయారు చేస్తామో చూడాలన్నారు. ఇక్కడ ఒక ఎకో సిస్టమ్‌ను నిర్మిస్తున్నామన్న ఆయన మేడ్ ఇన్ తెలంగాణ అనేది కేవలం లేబుల్ మాత్రమే కాదు అది విశ్వసనీయతకు, నైతిక శ్రమకు భరోసా అని చెప్పారు. చేనేత పరిశ్రమ ఆత్మ దెబ్బతినకుండా తమ ఆర్థిక వ్యవస్థలను వృద్ధి చేసుకోగలమనే భరోసాకు అది ఒక ప్రతీక అని అన్నారు. పర్యావరణ పరిరక్షణే తమ ప్రభుత్వ తొలి ప్రాధాన్యతన్న సీఎం తెలంగాణ రైజింగ్‌లో



పారిశ్రామికవేత్తలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. పెట్టుబడిదారులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు.

"మా డీఎన్ఏలోనే టెక్స్‌టైల్స్ ఉందని తెలంగాణ ప్రజలు గర్వంగా చెప్పుకోవచ్చు. పోచంపల్లి ఇక్కత్ నుంచి గద్వాల చీరల వరకు, వరంగల్ దురీస్ నుంచి నారాయణపేట చీరల వరకు ప్రసిద్ధి. టెక్స్‌టైల్స్ కేవలం పరిశ్రమే కాదు చేనేతలకు జీవితమది. 2047 నాటికి దక్షిణాసియా టెక్స్‌టైల్స్ క్యాపిటల్‌గా తెలంగాణను తీర్చిదిద్దుతాం. మా దగ్గర అత్యుత్తమ మానవ వనరులు ఉన్నాయి. మనందరం కలిసికట్టుగా ప్రపంచానికే గేమ్ ఛేంజర్‌గా నిలిచే సమగ్ర వస్త్ర పర్యావరణ వ్యవస్థను సృష్టించగలం" -రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి

# కాంగ్రెస్‌పై రెండేళ్లలోనే ప్రజల్లో వ్యతిరేకత

మొదటి పేజీ తరువాయి...

సీఎం రేవంత్‌రెడ్డిపై విమర్శలు చేశారు. ప్రాణహిత నదీ జలాలను వినియోగించుకోకపోవడం, పునరుద్ధరించకపోవడం రేవంత్ నిర్లక్ష్య పాలనకు నిదర్శనమని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన రెండేళ్లలోనే మార్పు రావాలనే పరిస్థితి వచ్చిందన్నారు. భాజపా, బీఆర్ఎస్ నాయకులకు తనపై ఉన్న అభిమానానికి జీవన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. అయితే మాజీ మంత్రి జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకోనున్నట్లు సమాచారం. త్వరలోనే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జగిత్యాలకు వెళ్లి జీవన్ రెడ్డిని ఆహ్వానించనున్నట్లు తెలుస్తోంది. ఈ నెల 13న జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ఆ రోజు మంచి ముహూర్తం ఉండటంతో గులాబీ కండువా కప్పుకోవాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ నెల 6న అమెరికా నుంచి తిరిగి వచ్చిన వెంటనే కేటీఆర్.. జీవన్ రెడ్డిని కలిసి పార్టీలోకి ఆహ్వానించనున్నట్లు సమాచారం. జగిత్యాల నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్‌ను బలోపేతం చేసేందుకు జీవన్ రెడ్డిని పార్టీలోకి తీసుకోవాలని కేటీఆర్ భావిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీకి, క్రియాశీల సభ్యత్వానికి జీవన్ రెడ్డి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. సీఎం రేవంత్ రెడ్డిని టార్గెట్ చేసిన ఆయన.. నిత్యం జనంలోనే ఉంటూ పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. జగిత్యాల ప్రాంతంలో బలమైన నేతగా ఉన్న జీవన్ రెడ్డి.. గులాబీ పార్టీలో చేరితే స్థానికంగా బీఆర్ఎస్‌కు మంచి ప్రయోజనం కలుగుతుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

# టీఆర్ఎస్ పేరు ఖాళీగా ఉంది.. ఎవరైనా వాడుకోవచ్చు

### జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు

### స్కూల్ ఫీజుల నియంత్రణ చట్టం చేయాలి

### ఆనాడు మాట్లాడిని రేవంత్ ఇప్పుడు మాట్లాడడం లేదు

**హైదరాబాద్, ఏప్రిల్ 3 (ప్రభాత ఉదయం)**

రాష్ట్రంలో స్కూల్ ఫీజుల గొడవ నడుస్తోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో 39,640 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయని తెలిపారు. వీటిలో 12,061 ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయన్నారు. సీబీఎస్సీ సెంట్రల్ సిలబస్ ఉన్న స్కూల్స్‌లో 25 నుంచి 30 శాతం ఫీజులు పెంచి ఇప్పటినుంచే వసూలు చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ ఉన్నప్పుడు ఫీజు నియంత్రణ చట్టం చేయాలని రేవంత్ రెడ్డి పదే పదే మాట్లాడారని గుర్తుచేశారు. ఎవరెంత తిన్నారంటూ అసెంబ్లీలో చర్చ చేసుకున్నారే తప్ప ఫీజుల నియంత్రణపై మాట్లాడలేదని విమర్శించారు. ప్రత్యేక అసెంబ్లీ నిర్వహించి ఫీజు నియంత్రణ చట్టం వెంటనే తేవాలని కవిత డిమాండ్ చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలన్నారు. ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు ఫీజులను పెంచుతున్నాయే తప్ప టీచర్లకు మాత్రం జీతాలు పెంచరని విమర్శించారు. ప్రైవేట్ కాలేజీల్లో ఆహార నాణ్యతను ప్రభుత్వం పట్టించుకోదా అని ప్రశ్నించారు. ప్రైవేట్ పాఠశాలలు, ఆసుపత్రులను సీఎం ప్రారంభిస్తున్నారని... వాళ్ళ దోపిడిని ఎంకరేజ్ చేస్తున్నారా అంటూ నిలదీశారు. ప్రైవేట్ స్కూల్స్ దోపిడీని కంట్రోల్ చేయాలని ప్రభుత్వాన్ని కవిత డిమాండ్ చేశారు. ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే స్కూల్స్ ముందు ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. 'అన్ని శాఖలకు ముఖ్యమంత్రే మంత్రిగా ఉండటం మన కర్మ' అంటూ వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ హయాంలో తనను నిజామాబాద్‌కు పరిమితం చేశారని అన్నారు. ఆంధ్రా, నార్త్ ఇండియా వాళ్ళు ఇక్కడ విద్యా సంస్థలు నెలకొల్పినా తెలంగాణ వాళ్ళకే అవకాశం ఇవ్వాలని కవిత డిమాండ్ చేశారు. అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తున్న స్కూల్ యాజమాన్యాలపై ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. తక్షణమే ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని.. అధిక ఫీజుల వసూళ్లను కట్టడి చేయాలని కోరారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పాత పేరు, కొత్త అజెండాతో ప్రజల ముందుకు వస్తానని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) పేరు ఫ్రీ అయిందని.. ఇప్పుడు దాన్ని ఎవరైనా వాడుకోవచ్చన్నారు. ఆచార్య జయశంకర్ సిద్ధాంతాల ప్రకారమే తమ పార్టీ నడుస్తుందని చెప్పారు. తమ పార్టీకి బిహార్ సిద్ధాంతకర్త అంటూ ఎవరూ లేరన్నారు. బీఆర్ఎస్ ప్రస్తుతం నిద్రావస్థలో ఉందని విమర్శించారు.



# కువైట్‌పై ఇరాన్ దాడి

మొదటి పేజీ తరువాయి...

3,46,000 బ్యారెళ్ల చమురును ఉత్పత్తి చేస్తారు. దాదాపు లక్షల బ్యారెళ్ల మేర డీజిల్, ఇతర శుద్ధి చేసిన ఇంధనాలను ఆసియా, యూరప్‌లోని మార్కెట్లకు ఎగుమతి చేస్తూ.. ప్రభుత్వానికి కీలకమైన ఆదాయ వనరుగా నిలుస్తోంది. ఈ కర్మాగారం లేకపోతే అక్కడ ఉత్పత్తి అయ్యే చమురును శుద్ధి చేయలేక బావులను మూసివేయాల్సిన పరిస్థితి తలెత్తుతుంది. ఇక్కడినుంచి భారత్‌తో సహా ఇతర ప్రపంచదేశాలు చమురు దిగుమతి చేసుకుంటాయి. పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రస్తుతం భారత్.. కువైట్ నుంచి చమురు దిగుమతులు నిలిపివేసింది. జాతీయ ఆయిల్ కంపెనీపై డ్రోన్ దాడి జరిగినట్లు కువైట్ న్యూస్ ఏజన్సీ శుక్రవారం పేర్కొంది. దీంతో పలు యూనిట్లలో మంటలు చెలరేగాయని తెలిపింది. ఉదయం మినా అల్-అహ్మదీ ర్గి÷నైరీ లక్ష్యంగా డ్రోన్ దాడి జరిగిందని కువైట్ పెట్రోలియం కార్పోరేషన్ (కెపిసి) మీడియాకు తెలిపింది. ఫలితంగా పలు యూనిట్లలో మంటలు చెలరేగాయని, అత్యవసర బృందాలు సహాయక చర్యలు చేపడుతున్నాయని పేర్కొంది. గల్ఫ్ భూభాగంపైకి ప్రయోగించిన క్షిపణులు, డ్రోన్‌లను వైమానిక రక్షణవ్యవస్థ సమర్థవంతంగా అడ్డుకుంటుందని కువైట్ సైన్యం ఒక ప్రకటనలో తెలిపింది. దేశవ్యాప్తంగా సైరన్‌లు మోగుతున్నాయని బహ్రెయిన్ అంతర్గత మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ఆదేశాలు జారీ చేసింది. మరిన్ని వివరాలు వెల్లడించేందుకు నిరాకరించింది.

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత..

### ఇద్దరి పై కేసు నమోదు

**కేటిదొడ్డి, ఏప్రిల్ 3(ప్రభాత ఉదయం)**





ఎలాంటి అనుమతులు లేకుండా గట్టు మండలం బల్గెర నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను శుక్రవారం కేటిదొడ్డి పోలీసులు పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పి.శ్రీనివాసులు తెలిపారు. చింతలకుంటకు అక్రమంగా ఇసుకను తరలిస్తున్న క్రమంలో పోలీసులు ట్రాక్టర్ ను స్వాధీనం చేసుకుని, ట్రాక్టర్ డ్రైవర్ హన్మంతు, మరియు ఓనర్ రమేష్ ల పై కేసు నమోదు చేశారు.

# ఎస్ఐఆర్‌లో జోగులాంబ గద్వాల జిల్లా అద్భుత ప్రగతి

### 21వ స్థానం నుంచి మూడవ స్థానానికి చేరువ



ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు ఇటీవలి కాలంలో స్పష్టమైన కార్యాచరణతో ముందుకెళ్లడంతో జిల్లా ఎస్ఐఆర్ నివేదికలో విశేషమైన పురోగతిని సాధించినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవస్థలో ఉన్న లోపాలను సమగ్రంగా గుర్తించి, వాటిని వేగంగా సరిదిద్దే దిశగా జిల్లా అధికార యంత్రాంగం తీసుకున్న నిర్ణయాల కారణంగా ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)లో జిల్లా 21వ స్థానం నుంచి మూడవ స్థానానికి చేరుకున్నట్లు చెప్పారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ చేస్తున్న సూపర్వైజర్లు, బూత్ లెవెల్ అధికారులపై పర్యవేక్షణ పెంచడంతో ఎస్ఐఆర్ 63 శాతం నుండి 74 శాతంకు పెరిగి భారీ మెరుగుదల నమోదు చేసిందన్నారు. ఫలితంగా జిల్లా ఏడాది ఫిబ్రవరి 27 నాటికి రాష్ట్రస్థాయిలో 21వ స్థానంలో ఉండగా, మార్చి 31 నాటికి 3వ స్థానానికి చేరుకుందన్నారు. ఇది తక్కువ సమయంలో సాధించిన విశేష విజయంగా కలెక్టర్ పేర్కొన్నారు. నిరంతర సమీక్షలు, సమయపాలనతో కూడిన కార్యాచరణ ఈ విజయానికి కీలకంగా నిలిచాయన్నారు. ప్రత్యేకంగా బూత్ స్థాయి అధికారులతో సమావేశాలు, మండల స్థాయి సమీక్షా సమావేశాలు నిర్వహించడంతో పాటు, రాజకీయ ప్రతినిధులు మరియు సంబంధిత వర్గాలను భాగస్వామ్యం చేయడం ద్వారా సమన్వయాన్ని పెంచి, పారదర్శకతతో ముందుకెళ్లామన్నారు. తన దిశా నిర్దేశంలో మొత్తం పరిపాలనా బృందం సమష్టిగా కృషి చేయడం వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. ప్రస్తుత దృఢ నాయకత్వం, క్రమశిక్షణ, సమష్టి కృషి, సమన్వయం భవిష్యత్తులోనూ కొనసాగుతుందన్నారు. రాబోయే ఎస్ఐఆర్ షెడ్యూల్‌ను దృష్టిలో ఉంచుకుని, ఇదే విధమైన కట్టుదిట్టమైన కార్యాచరణ కొనసాగించాలని, త్వరలోనే మన జిల్లా ఎస్ఐఆర్ నివేదికలో మొదటి స్థానానికి చేరుకునేలా కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సంబంధిత అధికారులకు, సిబ్బందికి పిలుపునిచ్చారు.





## ఇప్పటికిప్పుడు ఎన్నికలు పెడితే

# వందసీట్లు సాధిస్తాం

మొదటి పేజీ తరువాయి...

కేసీఆర్ రాజకీయాలకు దూరమై.. కేవలం తన ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారు. ఆయన అసెంబ్లీకి కూడా రావడం లేదు. ఇలాంటి పరిస్థితిలో బిఆర్ఎస్ రోజురోజుకు దిగజారుతోందని అన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడల్లా బీజేపీ.. దేవుళ్ల పేరు చెప్పి ఓట్లు అడుగుతోంది. ఈ విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారు.. అందుకే ఆ పార్టీని దూరం పెడుతున్నారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేస్తుంది. రాష్ట్రంలో 100 సీట్లు ఖాయం' అని అన్నారు. బీజేపీ కులం, మతం పేరుతో రాజకీయాం చేస్తోందని..ఆ పార్టీకి తెలంగాణలో స్థానం లేదని విమర్శించారు. రాముడేమైనా బీజేపీ జాగీరా....వాళ్ల పార్టీల సభ్యత్వం ఏమైనా ఉందా అని ప్రశ్నించారు. దేశంలో ఎక్కడా లేనట్టుగా తెలంగాణలో ప్రభుత్వ పథకాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు. క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలన్నారు. సన్నబియ్యం పథకం దేశంలోనే చారిత్రాత్మకమన్నారు. బీఆర్ఎస్ చేసిన అప్పులు కాంగ్రెస్ కడుతోందన్నారు. బీఆర్ఎస్ హయాంలో నేతల జేబుల్లోకి డబ్బులు వెళ్లాయన్నారు. మహిళలకు ఫ్రీ బస్సు స్కీం సక్సెస్ గా నడుస్తోందన్నారు. బీజేపీ రాష్ట్రాల్లో సన్నబియ్యం ఎందుకు ఇవ్వట్లేదన్నారు. కేంద్రం లాభాల్లో ఉన్న సంస్థలను అమ్మేస్తోందని విమర్శించారు. 12 ఏండ్లలో కేంద్రం ప్రజలకు ఏం చేసిందో చెప్పాలని ప్రశ్నించారు మహేశ్ కుమార్ గౌడ్. ఇందిగాంధీ నుంచి రాహుల్ వరకు పేదల కోసం పనిచేస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ చీప్ కేసీఆర్ ఫామ్ హౌస్ కే పరిమితమయ్యారని అన్నారు. దోచుకున్న సొత్తులో వాటాల గొడవలతో ఆ పార్టీ రోడ్డున పడిందని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ కు 100 సీట్లు గ్యారంటీ అని ధీమా వ్యక్తం చేశారు. గ్లోబల్ సమ్మిట్ తో 5 లక్షల కోట్ల ఒప్పందాలు జరిగాయన్నారు. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని చెప్పారు మహేశ్ కుమార్ గౌడ్. ఈ కర్యాక్రమంలో మంత్రి వివేక్‌తో పాటు స్థానిక నేతలు పాల్గొన్నారు.

## మహిళా రిజర్వేషన్, ఎఫ్‌సిఆర్ఎ

# సవరణ బిల్లులపై చర్చ

మొదటి పేజీ తరువాయి...

సమావేశాలను పొడిగిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. అదే సమయంలో విమర్శలు ఎదుర్కొంటున్న ఎఫ్‌సిఆర్ఎ సవరణ బిల్లును కూడా ఆమోదించితీరాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. ఎఫ్‌సిఆర్ఎ సవరణ బిల్లుపై పార్లమెంట్ లోపల, వెలుపల భారీ నిరసనలు వెల్లువెత్తిన సంగతి విదితమే. కేరళం శాసనసభ ఎన్నికల ముందు ఈ బిల్లు ఆమోదం పొందితే బిజెపికి పెద్ద ఎదురుదెబ్బ తగులుతుందని కూడా కేంద్ర ప్రభుత్వం గ్రహించింది. కేరళలో ఎన్నికల తరువాత పార్లమెంట్ తిరిగి సమావేశమవుతుంది. ఈ పరిస్థితుల్లో, ప్రత్యేక సమావేశంలో ఎఫ్‌సిఆర్ఎ బిల్లును కూడా ఆమోదిస్తారన్న ఆందోళన వ్యక్తమవుతోంది. మహిళా రిజర్వేషన్లను అమలు చేయడానికి ఉద్దేశించిన రాజ్యాంగ సవరణలను ఎలా అమలు చేయాలన్న ప్రతిపక్షాల ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం ఇంకా సమాధానం ఇవ్వలేదు. రాజ్యాంగ సవరణను ఆమోదించడానికి కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపక్షాల మద్దతు కూడా అవసరం. అయితే, అఖిలపక్ష సమావేశం నిర్వహించడానికి గానీ, ప్రతిపక్షాల సందేహాలకు వివరణ ఇవ్వడానికి గానీ కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా లేదు. ఈ పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం తన సొంత ప్రయోజనాలకు అనుగుణంగా రిజర్వేషన్లను అమలు చేయడానికి ప్రయత్నిస్తోందన్న అనుమానం వ్యక్తమవుతోంది. లోక్‌సభ నియోజకవర్గాల సంఖ్య పెంపు, మహిళా రిజర్వేషన్ చట్టం సత్వర అమలు వంటి కీలక బిల్లుల కోసం మూడురోజుల పాటు సమావేశాలు కొనసాగే అవకాశాలున్నాయని, ఈ విషయాన్ని విపక్షాలకు ప్రభుత్వం తెలిపిందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. మహిళా రిజర్వేషన్ కోటా అమలు బిల్లుపై, జనగణనతో నియోజకవర్గాల పునర్విభజనకు ఉన్న లంకెను విడదీయడంపై విపక్షంతో ప్రభుత్వం లోపాయికారీ సంప్రదింపులు జరుపుతోందని తెలుస్తోంది. కేంద్ర సాయుధ పోలీసు దళాల (సీఏపీఎఫ్‌ల)కు ఒకే విధమైన ఉద్యోగ నిబంధనలు ఉండేందుకు ప్రతిపాదించిన బిల్లుకు పార్లమెంటు ఆమోదం లభించింది. రాజ్యసభ ఆమోదించి పంపిన ఈ బిల్లును లోక్‌సభ కూడా మూజువాణి ఓటుతో ఆమోదించింది.

## ఫీజు రియంబర్స్‌మెంట్ కూడా

# ఇవ్వలేని దుస్థితిలో ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి...

వారు చేసిందేమీ లేదు. రూ.2,730 కోట్లు ఎస్టీలకు బడ్జెట్‌లో పెట్టి కేవలం రూ.50 కోట్లే ఖర్చు చేశారు. గిరిజన విద్యార్థులకు ప్రోత్సాహకాలు ఇస్తామన్నారు.. ఒక్కరికీ ఇవ్వలేదు. పిల్లలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకుండా విద్యకు దూరం చేస్తున్నారు. ఎస్టీ కార్పొరేషన్ ద్వారా గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.వేల కోట్లు ఇచ్చిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. కానీ, ప్రస్తుత ప్రభుత్వం విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు కూడా ఇవ్వడం లేదని ఆక్షేపించారు. సంత్ సేవాలాల్ కార్పొరేషన్‌కు రూ.100 కోట్లు ప్రకటించి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. ఎస్టీల ఓట్లు కావాలిగానీ, వాళ్ల సంక్షేమం పట్టించుకోరా?అని ప్రశ్నించారు. కేరళలో ఎన్నికల ప్రచారానికి వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. తెలంగాణలో ఆరు గ్యారెంటీలను అమలు చేశామని బడాయి మాటలు చెబుతున్నారని విమర్శించారు. మా లంబాడీలను దగా చేశారు. సీఎం రేవంత్, ఆయన మనుమడు ఫుట్ బాల్ ఆడేందుకు డబ్బులు ఉంటాయి కానీ ఎస్టీలకు ఇచ్చేందుకు లేవా?. లగచర్లలో లంబాడీల భూములు గుంజుకుని సీఎం రేవంత్ రెడ్డి వారిని జైలులో పెట్టారు. ఇక్కడ చేసింది చాలదని కేరళకు పోయి గొప్పలు చెబుతున్నారు. ఇంట్లో ఈగల మోత అంటే కేరళపోయి పల్లకీల మోత అన్నట్లు ఉంది. కొడంగల్ నియోజకవర్గంలో ఏ గ్రామంలో రుణమాఫీ వంద శాతం జరిగిందో రేవంత్ చూపించాలని సవాల్ చేశారు. నేను కొడంగల్ వచ్చినా గ్రామసభల్లో మీ నాయకులను జనం నిలదీస్తున్నారు. పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని నిర్లక్ష్యం చేశారు. ప్యాకేజ్-3లో కొంత పని మాత్రమే మిగిలి ఉంది. త్వరగా ఆ పని పూర్తి చేస్తే కేసీఆర్‌కు పేరొస్తుందని చేయల్లేదు. పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని పూర్తిస్థాయిలో చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాం. మీ నిర్లక్ష్యం వల్ల పాలమూరు ప్రజలకు అన్యాయం జరిగిందని అన్నారు.

## రాజేంద్రనగర్ నియోజకవర్గంలో

# భక్తి శ్రద్ధలతో గుడ్ ఫ్రైడే ఆరాధనలు

### సిలువలో యేసయ్య పలికిన ఏడు మాటలను ధ్యానించిన క్రైస్తవులు



అత్తాపూర్ తేజస్విని నగర్ లో గల త్రినిటీ కేథడ్రల్ చర్చ్ లో గుడ్ ఫ్రైడే ఆరాధనలో పాల్గొన్న బిషప్ జోసెఫ్ కిషోర్


రాజేంద్రనగర్ మన్నా చర్చ్ లో గుడ్ ఫ్రైడే ఆరాధనలో పాల్గొన్న రెవరెండ్ సీ హెచ్ జాన్ మోజెస్


దుర్గా నగర్ లోని ఎలోహిం గాస్పెల్ చర్చ్ లో మాట్లాడుతున్న రాజేంద్రనగర్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవరెండ్ సీ హెచ్ సునీల్ సామ్యూల్


మన్నా చర్చ్ లో సిలువలో యేసయ్య పలికిన ఏడు మాటలను వివరిస్తున్న బ్రదర్ జోబు


దుర్గానగర్ ఎలోహిం గాస్పెల్ చర్చ్ లో యేసయ్య పలికిన ఏడు మాటలను వివరిస్తున్న సిస్టర్ అప్పారెడ్డి గూడెం మాధవి



యేసయ్య పలికిన ఏడు మాటలను వివరిస్తున్న రాజేంద్రనగర్ పాస్టర్స్ ఫెలోషిప్ ప్రధాన కార్యదర్శి పాస్టర్ ప్రణీత్ బాబు, కోశాధికారి పాస్టర్ బట్టు శ్రీకాంత్ లు

**బుద్వేల్, ఏప్రిల్ 3 (ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిళ్ల పరిధిలో గల చర్చిలలో శుక్రవారం గుడ్ ఫ్రైడే ఆరాధనలు భక్తి శ్రద్ధలతో జరిగాయి. యేసు ప్రభువు సిలువ లో పలికిన ఏడు మాటలను చర్చిలలో ఏడుగురు సభ్యుల చొప్పున ధ్యానించారు. అత్తాపూర్ తేజస్వీని కాలనీలో గల త్రినిటీ కేథడ్రిల్ చర్చి వ్యవస్థాపకులు బిషప్ జోసెఫ్ కిషోర్ మాట్లాడుతూ, ప్రపంచానికి ప్రేమ, దయ, కరుణ, తగ్గింపు స్వభావాన్ని చూపించి నశించిపోతున్న మానవాళి పాప పరిహార్థమై తన ప్రాణాన్ని బలిగా అర్పించిన కరుణామయుడు యేసయ్య అని గుర్తు చేశారు. ఆయన మరణించి మూడవ దినమున తిరిగి లేచిన మృత్యుంజయుడు అన్నారు. యేసయ్య సిలువ లో పలికిన ఏడు మాటలు క్షమాపణ, రక్షణ, ఆదరణలను గుర్తు చేస్తాయని రాజేంద్రనగర్ మన్నా చర్చి పాస్టర్ రెవరెండ్ సీహెచ్ జాన్ మోజెస్ తెలి పారు. యేసయ్య బోధించిన వాక్యానుసారంగా జీవిస్తు ప్రజలకు ప్రేమను పంచేవారిగా క్రైస్తవులు జీవి చాలని దుర్గానగర్ ఎలోహిం చర్చి పాస్టర్, రాజేంద్రనగర్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవరెండ్ సీహెచ్ సునీల్ సామ్యూల్ తెలిపారు. పాపానికి దూరంగా జీవించాలని మన్నా చర్చి సంఘ పెద్ద బ్రదర్ జోబు వివరించారు. యేసయ్య చూపిన మార్గం నిత్య జీవాన్ని ప్రసాదిస్తుందని రాజేంద్రనగర్ పాస్టర్స్ ఫెలోషిప్ ప్రధాన కార్యదర్శి పాస్టర్ ప్రణీత్ బాబు, కోశాధికారి పాస్టర్ బట్టు శ్రీకాంత్ అన్నారు. చర్చీలలో యేసయ్య పలికిన యేడు మాటలను బ్రదర్ రాజ్ కుమార్ ఇశ్రాయేల్, బ్రదర్ సింహాచలం, సిస్టర్ కస్తూరి ప్రసన్న, సిస్టర్ ఎ మాధవి, సిస్టర్ డి అమృత, సిస్టర్ సుష్మీత, సిస్టర్ సంగీత, సిస్టర్ శాంతి, బ్రదర్ గ్లాడి ప్రేంసన్, బ్రదర్ డానియేల్ లు వివరించారు.



త్రినిటీ కేథడ్రల్ లో క్రైస్తవ ఆధ్యాత్మిక గీతలను ఆలపిస్తున్న సంఘ సభ్యులు

**వివిధ చర్చిలలో...**

బుద్వేల్ మెథడిస్ట్ చర్చి, బెథెస్తా మిషన్ గాస్పెల్ చర్చి, కోనేటి ప్రార్థన మందిరం తో పాటు పలు చర్చిలలో గుడ్ ఫ్రైడే ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. హ్యాపీహోమ్స్ కాలనీలో గల గాస్పెల్ ట్రంపెట్స్ మినిస్ట్రీస్ లో, అత్తాపూర్ రాక్ చర్చి, ఉప్పర్పల్లి హోరేబు చిర్చి, హైదర్ గూడ అగాపే గాస్పెల్ చర్చి, అతా పూర్ చర్చిలతో పాటు లక్ష్మీగూడ జీసస్ క్రైస్ట్ ప్రేయర్ ఫెలోషిప్, మధుబన్ కాలనీ బాప్టిస్ట్ చర్చి, కాటేదాన్ కల్వరి సన్నిధి, కర్మేల్ ప్రార్థన మందిరాలలో గుడ్ ఫ్రైడే ప్రత్యేక ప్రార్థనలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. పాస్టర్లు రెవరెండ్ డాక్టర్ జి ఎస్ విజయ భూషణం, రెవరెండ్ ప్యాట్రిక్, రెవరెండ్ పి స్వర్ణ కుమార్, రెవరెండ్ కె నతానియేల్, రెవరెండ్ కె సుందర్ పాల్, సిస్టర్ ఎస్ యేసుమణి, పాస్టర్ జాన్ బైరోస్, రెవరెండ్ , పాస్టర్ సోమారం రాజ్ కుమార్, పాస్టర్ జేపీ పాల్, పాస్టర్ జాన్ వెస్లీ, రెవరెండ్ ఎం విజయ్ కుమార్, రెవరెండ్ జైలు, రెవరెండ్ సుకుమార్. పాస్టర్ యేసన్న, పాస్టర్ దినకర్, సిస్టర్ లీనాదేవదాస్, పాస్టర్ ప్రమోద్ లు గుడ్ ఫ్రైడే ప్రార్థనలలో పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాటాలకు స్ఫూర్తి దొడ్డి కొమ్మురయ్య

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 03 (ప్రభాత ఉదయం):**

దొడ్డి కొమురయ్య తెలంగాణ తొలి విప్లవ వీరుడని. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. శుక్రవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయం లో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దొడ్డి కొమరయ్య జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పాల్గొని, ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూమి, భూక్తి, విముక్తి కోసం ప్రజల్లో స్ఫూర్తి నింపారని అన్నారు.సాయుధ పోరాటంలో కొమురయ్య వీర మరణం పొందడంతో గ్రామల్లోని ప్రజల్లో చైతన్యం కలిగి, తెలంగాణ ఉద్యమాలకు నిజాం పాలనపై పోరాటాలు కొనసాగించడానికి స్ఫూర్తిగా దొడ్డి కొమురయ్య నిలిచారన్నారు . అనంతరం జిల్లాలోని వివిధ బిసి సంఘాల నాయకులు దొడ్డి కొమురమ్య చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డిబిసిడిఓ యం. లక్ష్మీనర్సింహ రావు, ఏబీసీడీఓ రవింధర్, జిల్లాలోని వివిధ కుల సంఘాల నాయకులు డి. మల్లికాంబ, జె.మల్లేష్, కె. రమేష్, యస్. అంజనేయులు, వి. చక్రపాణి, యం.సాంబయ్య, పి.హరీష్, బి.వెంకయ్య మల్లయ్య, యన్. కుమారస్వామి, సిహెచ్. వీరస్వామి, గోప ఫండర్ జిల్లా అధ్యక్షులు కె. పరుశరాములు, మేకల సమ్మయ్య, ఎం కృష్ణమూర్తి, డి సిద్దయ్య గౌడ్ , యం.శ్రీనివాస్, కె. మధుసుధన్, ఎన్. సోమయ్య, బి. సిద్దలు, వివిధ బిసి కుల సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



దొడ్డి కొమురయ్య కు నివాళులు అర్పిస్తున్న జిల్లా కలెక్టర్



## తెలంగాణ ప్రజల సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్యకు ఘనంగా నివాళి

**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 03(ప్రభాత ఉదయం):**

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా శుక్రవారం జనగామ పట్టణంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ ) అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీ నారాయణ లకావత్, పీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మీ నారాయణ నాయక్, మాజీ మున్సిపల్ మార్కెట్ ఛైర్మన్ ఎర్రమల్ల సుధాకర్, ఓబీసీ సెల్ రాష్ట్ర నాయకులు చింతకింది మల్లేష్, కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జాయ మల్లేష్, మోటే శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ దూడల సిద్ధయ్య గౌడ్, మేకల సమ్మయ్య, నోముల సోమయ్య, బోరెల్లి సిద్దులు, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొని దొడ్డి కొమురయ్య సేవలను స్మరించుకున్నారు.




పూలమాల వేస్తున్న ధన్వంతి లకావత్

# ఈస్టర్ హిల్స్‌లో గుడ్ ఫ్రైడే ప్రార్థనలు



బుద్వేల్ మెథడిస్ట్ చర్చ్ నుంచి ఈస్టర్ హిల్స్ వరకు ర్యాలీగా వస్తున్న క్రైస్తవులు


ఈస్టర్ హిల్స్ వద్ద ప్రార్థన లు చేస్తున్న క్రైస్తవులు

**బుద్వేల్, ఏప్రిల్ 3 (ప్రభాత ఉదయం)**

బుద్వేల్ షీడ్జ్ మెమోరియల్ మెథడిస్ట్ చర్చి పాస్టర్స్ రెవరెండ్ జైలు, రెవరెండ్ సుకుమార్, చర్చి కమిటీ సభ్యులతో పాటు విశ్వాసులు శుక్రవారం బుద్వేల్ ఈస్టర్ హిల్స్ వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మెథడిస్ట్ చర్చిలో జరిగిన గుడ్ ఫ్రై డే ప్రార్థనలనంతరం సంఘ విశ్వాసులందరు పాటలు పాడుతు ర్యాలీగా ఈస్టర్ హిల్స్ కు వెళ్లి ప్రార్థనలు చేశారు. ఈస్టర్ హిల్స్ ప్రాం తంలో 50 సంవత్సరాలుగా ప్రార్థనలు జరుగుతున్నాయని, ఈ స్థలాన్ని క్రైస్తవులకు కేటాయించేలా ప్రభుత్వంలో ఉన్న పెద్దలకు, వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ కు దయ పుట్టించాలని విజ్ఞాపన ప్రార్థనలు చేశారు. ప్రార్థనలలో యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



రాజు వస్తాద్ నుంచి నియామక పత్రాన్ని అందుకుంటున్న పత్యార రాజు

## ఎస్సీఆర్పీఎస్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా పత్యార రాజు

**బుద్వేల్, ఏప్రిల్ 3 (ప్రభాత ఉదయం)**

షెడ్యుల్డు కులాల హక్కుల పోరాట సమితి (ఎస్ సీఆర్పీఎస్) తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా రాజేంద్రనగర్ అంబేద్కర్ నగర్ కు చెందిన సత్యార రాజు నియమితులైనారు. శుక్రవారం నగరంలో జరిగిన ఆ సంఘం జాతీయ సమావేశంలో ఎస్సీఆర్పీఎస్ జాతీయ అధ్యక్షులు ఎస్ రాజు వస్తాద్ పత్యార రాజు కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భం గా సత్యార రాజు మాట్లాడుతూ, షెడ్యుల్డు కులాల హక్కుల సాధన కోసం కృషి చేస్తానన్నారు. ఎస్సీఆర్ పీఎస్ సంఘం ఎలాంటి విలుపునిచ్చిన దానిని విజయవంతం చేయడానికి ముందుండి పనిచేసా బి నన్నారు. తనపై నమ్మకంతో పదవి ఇచ్చిన సంఘం జాతీయ అధ్యక్షులు రాజు పస్తాద్ తో పాటు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు.

## పంట మార్పిడిపై నేడు సదస్సు

**బుద్వేల్, ఏప్రిల్ 3 (ప్రభాత ఉదయం)**

పంట మార్పిడి ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని రైతు సం మాల ప్రతినిధులు, అభ్యుదయ రైతులు, శాస్త్రవేత్తలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో ప్రొఫెసర్ జయశం కర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఈ నెల 4వ తేదీన సదస్సు నిర్వహించనున్నట్లు వర్శిటీ ఉప కులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య ఓ ప్రకటన లో తెలిపారు. రాజేంద్రనగర్ లోని విస్తరణ విద్యా సంస్థ (ఈఈఐ) సెమినార్ హాల్ లో ఉదయం 10 గంటలకు ఈ సదస్సు ఉంటుందన్నారు.



ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య


ఛత్రపతి శివాజీ మహారాజ్ 346వ వర్ధంతి సందర్భంగా అత్తాపూర్ లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న శ్రీ శ్రీనివాస సేవా సమితి వ్యవస్థాపకులు పెంద్యాల సాయి మల్లిక్, చిత్రంలో ఎం బాలసుబ్రమణ్యం, యు శ్రీకాంత్ లు

- బుద్వేల్, ప్రభాత ఉదయం

## ఈ నెల 5వ తేదీన ఆరాంఘర్ చౌరస్తాలో బాబు జగ్జీవన్ రాం 119వ జయంతి వేడుకలు

**బుద్వేల్, ఏప్రిల్ 3 (ప్రభాత ఉదయం)**



ఈ నెల 5వ తేదీన ఆరాంఘర్ బాబు జగ్జీవన్రాం చౌరస్తాలో భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్రాం 119వ జయంతి ఉత్సవాలను నిర్వహించనున్నట్లు ఉత్సవాల కమిటీ చైర్మన్ దాసరి రమేశ్, కో చైర్మన్ నందిగామ నరసింహ , ప్రధాన కార్యదర్శి మంగలారం శ్రీనివాస్, కోశాధికారి పలుగుచెరువు మహేందర్ లు తెలిపారు. ఉదయం 8.30 గంటల కు ప్రారంభమయ్యే ఈ ఉత్సవాలలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి , రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాశ్ గౌడ్, మహేశ్వరం ఎమ్మెల్యే పి సబితా ఇంద్రారెడ్డిలలో పాటు పలువరు ప్రజా ప్రతినిధులు, కుల సంఘాల నాయకులు, ప్రజలు, అన్ని విభాగాల అధికారులు పాల్గొంటారన్నారు. ప్రతి సంవత్సరం రాజేంద్రనగర్ నియోజకవర్గం బాబు జగ్జీవన్రాం. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహనీయుల జయంతి ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

## నేడు రాజేంద్రనగర్‌లో హిందు సమ్మేళనం

**బుద్వేల్, ఏప్రిల్ 3 (ప్రభాత ఉదయం)**


రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) శతాబ్ది వేడుకలలో బాగంగా ఈ నెల 4వ తేదీన శనివారం సాయంత్రం 5:30 గంటలకు రాజేంద్రనగర్ హరిహర క్షేత్రం ఆవరణలో హింధు సమ్మేళనాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. హింధు బంధువుల ఐక్యతతో ఈ హిందు సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ వాసవీ మహా పీఠాదీశ్వరులు పరమపూజ్య శ్రీ శ్రీధర్ స్వామి ముఖ్య అతిధులుగా హాజరు అవుతారన్నారు. మఖ్య వక్తగా ఎర్ర నర్సింగ్ జీ, మహిళ వక్తగా హైకోర్టు న్యాయమూర్తి మౌనిక సుంకర పాల్గొంటారన్నారు. దేశానికి ఆత్మ హిందు ధర్మం, హిందు సంస్కృతి, హింధు సమాజమని రాజేంద్రనగర్ హింధు సమ్మేళనం ప్రతినిధులు పెండ్యాల రామక్రిష్ణ, బ్రహ్మణపల్లి బాల్ రాజ్, డాక్టర్ ఎస్ అమరేందర్, వేముల రామక్రిష్ణ, ఈ శ్రీకాంత్ లు తెలిపారు. ప్రజలు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

# క్రీడా ప్రాంగణమా? సినిమా సెట్టింగా?

## చెత్తకుప్పగా మారుతున్న 'గచ్చిబౌలి' అంతర్జాతీయ స్టేడియం!

**శేరిలింగంపల్లి : ఏప్రిల్ 3, (ప్రభాతఉదయం)**





అది ఒకప్పుడు అంతర్జాతీయ క్రీడాకారుల కలల వేదిక. ప్రపంచ స్థాయి బ్యాడ్మింటన్, వాలీబాల్, బాస్కెట్‌బాల్ టోర్నమెంట్‌లకు ఆతిథ్యం ఇచ్చిన ఘనమైన చరిత్ర దాని సొంతం. కానీ నేడు, ఆ స్టేడియం అడుగు పెట్టాలంటేనే క్రీడాకారులు అసహ్యించుకునేలా తయారైంది. గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి ఇంటర్నేషనల్ ఇండోర్ స్టేడియం ఇప్పుడు క్రీడా విన్యాసాలకు కాదు, సినిమా షూటింగ్‌లకు, ప్రైవేట్ ఈవెంట్లకు అడ్డాగా మారిపోయింది.

పాడైపోయిన ఫ్లోరింగ్ గత వారం రోజులుగా ఇక్కడ జరుగుతున్న ఓ భారీ సినిమా షూటింగ్ ఈ అంతర్జాతీయ స్టేడియం రూపురేఖలను మార్చేసింది. కోట్లాది రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన ఫ్లోరింగ్ ఇప్పుడు సినిమా క్రేన్లు, భారీ లైట్లు, సెట్టింగ్ సామాగ్రి కింద నలిగిపోతోంది. షూటింగ్ కోసం వాడుతున్న రసాయనాలు, మేకులతో ఫ్లోరింగ్ అక్కడక్కడా దెబ్బతింది. క్రీడాకారులు తమ ప్రాక్టీస్‌ను వదులుకుని బయట వేచి చూస్తుంటే, లోపల సినిమా తారల సందడి, సాంకేతిక నిపుణుల హడావుడి కనిపిస్తోంది.

**డంప్ యార్డ్‌గా మారిన స్టేడియం పరిసరాలు**

స్టేడియం లోపలే కాదు, వెలుపల పరిస్థితి మరీ దారుణంగా ఉంది. షూటింగ్ యూనిట్ వదిలి వెళ్లిన తిండి పొట్లాలు, ప్లాస్టిక్ బాటిళ్లు, సెట్టింగ్ వ్యర్థాలతో స్టేడియం ప్రాంగణం ఒక డంప్ యార్డ్‌ను తలపిస్తోంది. గాలికి కొట్టుకొస్తున్న చెత్తతో స్టేడియం చుట్టూ దుర్వాసన వెదజల్లుతోంది. అంతర్జాతీయ స్థాయి అథ్లెట్లు శిక్షణ పొందే చోట ఇలాంటి అపరిశుభ్ర వాతావరణం ఉండటంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**గతం ఏం చెబుతోంది?**

చంద్రబాబు ప్రభుత్వం నుంచి బీఆర్ఎస్ వరకు. ఈ స్టేడియం నిర్మాణ సమయంలోనే అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రివర్గం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించిన ఇటువంటి స్టేడియాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేట్ కార్యక్రమాలకు, రాజకీయ సభలకు ఇవ్వకూడదని నిబంధన విధించింది.

**2005 ప్లీనరీ వివాదం**

2005లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్లీనరీ సమావేశాల కోసం ఈ వేదికను వాడుకోవాలని చూసినప్పుడు, టీడీపీ తీవ్రంగా వ్యతిరేకించింది. క్రీడా వేదికల పవిత్రతను కాపాడాలని డిమాండ్ చేసింది.

**బీఆర్ఎస్ హయాంలో నియంత్రణ**

2014 నుంచి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు, క్రీడాభివృద్ధికి ఆశించిన స్థాయిలో నిధులు కేటాయించలేదన్న విమర్శలు ఉన్నప్పటికీ, స్టేడియాలను ప్రైవేట్ కార్యక్రమాలకు ఇవ్వడంలో చాలా కఠినంగా వ్యవహరించింది. క్రీడా ప్రాంగణాలు కేవలం క్రీడాకారులకే చెందాలనే నియమాన్ని అప్పట్లో కొంతవరకు పాటించారు.

**ప్రభుత్వ ద్వంద్వ నీతిపై ప్రజల ఆగ్రహం**

ప్రస్తుత ప్రభుత్వం ఒకవైపు "స్పోర్ట్స్ యూనివర్సిటీ" కడుతున్నామని, క్రీడలను ప్రోత్సహిస్తున్నామని గొప్పలు చెబుతూనే, మరోవైపు ఉన్న స్టేడియాలను వ్యాపార అవసరాలకు అప్పగించడంపై ప్రజలు మండిపడుతున్నారు.

రాష్ట్రానికి రాబడి కావాలంటే సినిమా స్టూడియోలు ఉన్నాయి, కన్వెన్షన్ సెంటర్లు, ఫంక్షన్లు ప్రైవేటు ప్రోగ్రాం కి మాదాపూర్ లోని హైటెక్స్ నోటెల్ ఉండనే ఉన్నాయి. అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులను తయారు చేయాల్సిన స్టేడియంలను షూటింగ్‌లకు అద్దెకు ఇవ్వడం అంటే క్రీడలను ఖూనీ చేయడమే" అని క్రీడా అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**రక్షణ కరువు.. భవిష్యత్తు ప్రశ్నార్థకం**

గచ్చిబౌలి జీఎంసీ బాలయోగి స్టేడియం కేవలం ఒక భవనం కాదు, అది తెలంగాణ క్రీడా ప్రతిభకు చిహ్నం. ఇలాంటి ప్రాంగణాలను కేవలం ఆదాయం కోసమో, ప్రైవేట్ సంస్థల ప్రయోజనాల కోసమో వాడుకోవడం వల్ల భవిష్యత్తులో అంతర్జాతీయ టోర్నమెంట్‌లు నిర్వహించే అర్హతను మనం కోల్పోయే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, షూటింగ్‌లకు తక్షణమే స్వస్తి పలికి, దెబ్బతిన్న ఫ్లోరింగ్‌ను పునరుద్ధరించి, స్టేడియంను క్రీడాకారులకు అప్పగించాలని క్రీడా లోకం కోరుతోంది.



డ్రగ్ పార్టీలో దొరికిన నిందితులు

# కొండాపూర్ పబ్‌పై 'ఈగిల్' పంజా

**డ్రగ్స్ మత్తులో చిత్తైన బడా బాబుల వారసులు!**

**అర్ధరాత్రి హైడ్రామా.. ఐఏఎస్ అధికారిణి కుమారుడితో సహా ఏడుగురు అరెస్ట్**

**క్వేక్ అరేనా పబ్' లో రచ్చ**

**శేరిలింగంపల్లి : ఏప్రిల్ 3, (ప్రభాత ఉదయం )**

భాగ్యనగర ఐటీ హబ్‌లో మరోసారి డ్రగ్స్ కలకలం రేపింది. ఖరీదైన పబ్‌లు, విదేశీ డీజేల మ్యూజిక్ హోరు మధ్య గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న డ్రగ్స్ పార్టీని ఈగల్ టాస్క్ ఫోర్స్, సైబరాబాద్ నార్కోటిక్స్ పోలీసులు తుత్తునియలు చేశారు. గచ్చిబౌలి పరిధిలోని కొండాపూర్ 'క్వేక్ అరేనా పబ్' వేదికగా జరిగిన ఈ ఆపరేషన్‌లో 8 మంది యువకులు డ్రగ్స్ సేవించినట్లు రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయారు. వీరిలో ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు చెందిన ఒక సీనియర్ ఐఏఎస్ అధికారిణి కుమారుడు ఉండటం ఇప్పుడు సంచలనం సృష్టిస్తోంది.

**ముందస్తు ప్లాన్.. మెరుపు దాడి!**

ప్రముఖ అంతర్జాతీయ డీజే 'బ్లాక్ కాఫీ' ప్రోగ్రామ్ నేపథ్యంలో పబ్‌లో డ్రగ్స్ విందు జరుగుతోందని 'ఈగిల్ ఫోర్స్'కు పక్కా సమాచారం అందింది. దీంతో రంగంలోకి దిగిన ఆరు బృందాలు శుక్రవారం అర్ధరాత్రి దాటాక పబ్‌ను చుట్టుముట్టాయి. పబ్‌లో ఉన్న 64 మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు, అత్యున్నత సాంకేతికత కలిగిన 'అబాన్' యూరిన్ టెస్ట్ కిట్‌ల ద్వారా అక్కడికక్కడే పరీక్షలు నిర్వహించారు.

**పరీక్షల్లో తేలిందిలా.. ఎవరెవరు చిక్కారంటే?**

రెండు విడతలుగా నిర్వహించిన ఈ పరీక్షల్లో ఏడుగురు యువకులు వివిధ రకాల ప్రమాదకర మత్తు పదార్థాలు సేవించినట్లు నిర్ధారణ అయ్యింది.

ఐఏఎస్ అధికారిణి కుమారుడి కలకలం: అరెస్టయిన వారిలో హరిత్ అనే యువకుడు ఉండగా, అతను ఏపీకి చెందిన ఐఏఎస్ అధికారిణి కుమారుడిగా ప్రాథమిక విచారణలో తేలింది. ఈ డ్రగ్ పార్టీలో వ్యాపారవేత్తలు టెక్కీలు ఉన్నట్లు పోలీసుల విచారణలో తెలింది. మోనిష్ ఉమేష్ (వ్యాపారి), పృథ్వీరాజ్ (కాంట్రాక్టర్), అభిషేక్ (సాఫ్ట్‌వేర్ ఇంజనీర్), రిషబ్ (వ్యాపారవేత్త), హరిత్ (సాఫ్ట్‌వేర్ ఇంజనీర్) గంజాయి సేవించగా.. రితేష్ అనే మొబైల్ షాపు యజమాని ఏకంగా మెథాఫ్మెటమిన్ వంటి సింథటిక్ డ్రగ్స్ వాడినట్లు తేలింది. విదేశీ ఆర్టిస్ట్ అలెగ్జాండర్, పబ్ డీజే కేవీలకు నిర్వహించిన పరీక్షల్లో నెగటివ్ వచ్చినట్లు పోలీసులు వెల్లడించారు. నిందితులపై గచ్చిబౌలి పోలీసులు ఎన్ డి పి ఎస్ చట్టం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. వీరికి డ్రగ్స్ సరఫరా చేస్తున్న 'పెడ్లర్స్' ఎవరు? విదేశీ కళాకారుల ముసుగులో నెట్‌వర్క్ నడుస్తోందా? అనే కోణంలో పోలీసులు కూపీ లాగుతున్నారు. పట్టుబడిన వారందరినీ రిమాండ్‌కు తరలించడంతో పాటు, వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ ఇవ్వడం తోపాటు డీ–అడిక్షన్ సెంటర్లకు పంపనున్నట్లు అధికారులు వెల్లడించారు. యువత మత్తుకు బానిసై తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. పిల్లల కదలికలపై తల్లిదండ్రులు నిరంతరం నిఘా ఉంచాలని పోలీసులు కోరుతున్నారు.

# 76 మంది విద్యాశాఖ సిబ్బందికి షోకాజ్ నోటీసులు

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్3(ప్రభాత ఉదయం)**



జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఎఫ్.ఆర్.ఎస్(ఫేస్ రికగ్నైజ్ సిస్టం) హాజరు విధానం సక్రమంగా నిర్వహించకపోవడం వలన 76 మంది విద్యాశాఖ సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.గురువారం జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలలో అమలవుతున్న ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ హాజరు నమోదుపై సమగ్రంగా పరిశీలించగా, పలుచోట్ల ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది ఎఫ్.ఆర్.ఎస్ యాప్‌లో హాజరు సక్రమంగా నమోదు చేయకపోవడం గమనించారు. ఈ నేపథ్యంలోనే కలెక్టర్ జిల్లా పరిధిలోని 61 పాఠశాలలకు చెందిన 76 మంది బోధన మరియు బోధనేతర సిబ్బందిపై చర్యలు తీసుకుంటూ వారికి షోకాజ్ నోటీసులు జారీ చేశామన్నారు. సంబంధిత సిబ్బంది తమ సంజాయిషీని మూడు రోజుల లోపు సమర్పించాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, సిబ్బంది ప్రభుత్వం నిర్దేశించిన విధి విధానాలను కచ్చితంగా పాటించడంతో పాటు, ప్రతి రోజూ ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా హాజరును తప్పనిసరిగా సమయానికి నమోదు చేయాలని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. భవిష్యత్తులో ఇటువంటి నిర్లక్ష్యం పునరావృతమైతే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ తీవ్రంగా హెచ్చరించారు. జిల్లాలో విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో భాగంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు.

# ఎస్ఐఆర్‌లో జోగులాంబ గద్వాల జిల్లా అద్భుత ప్రగతి

**21వ స్థానం నుంచి మూడవ స్థానానికి చేరువ**

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 3(ప్రభాత ఉదయం)**

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు ఇటీవలి కాలంలో స్పష్టమైన కార్యాచరణతో ముందుకెళ్లడంతో జిల్లా ఎస్ఐఆర్ నివేదికలో విశేషమైన పురోగతిని సాధించినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.వ్యవస్థలో ఉన్న లోపాలను సమగ్రంగా గుర్తించి, వాటిని వేగంగా సరిదిద్దే దిశగా జిల్లా అధికార యంత్రాంగం తీసుకున్న నిర్ణయాల కారణంగా ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)లో జిల్లా 21వ స్థానం నుంచి మూడవ స్థానానికి చేరుకున్నట్లు చెప్పారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ చేస్తున్న సూపర్వైజర్లు, బూత్ లెవెల్ అధికారులపై పర్యవేక్షణ పెంచడంతో ఎస్ఐఆర్ 63 శాతం నుండి 74 శాతంకు పెరిగి భారీ మెరుగుదల నమోదు చేసిందన్నారు. ఫలితంగా జిల్లా ఏడాది ఫిబ్రవరి 27 నాటికి రాష్ట్రస్థాయిలో 21వ స్థానంలో ఉండగా, మార్చి 31 నాటికి 3వ స్థానానికి చేరుకుందన్నారు. ఇది తక్కువ సమయంలో సాధించిన విశేష విజయంగా కలెక్టర్ పేర్కొన్నారు. నిరంతర సమీక్షలు, సమయపాలనతో కూడిన కార్యాచరణ ఈ విజయానికి కీలకంగా నిలిచాయన్నారు. ప్రత్యేకంగా బూత్ స్థాయి అధికారులతో సమావేశాలు, మండల స్థాయి సమీక్షా సమావేశాలు నిర్వహించడంతో పాటు, రాజకీయ ప్రతినిధులు మరియు సంబంధిత వర్గాలను భాగస్వామ్యం చేయడం ద్వారా సమన్వయాన్ని పెంచి, పారదర్శకతతో ముందుకెళ్లామన్నారు. తన దిశా నిర్దేశంలో మొత్తం పరిపాలనా బృందం సమష్టిగా కృషి చేయడం వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. ప్రస్తుత దృఢ నాయకత్వం, క్రమశిక్షణ, సమష్టి కృషి, సమన్వయం భవిష్యత్తులోనూ కొనసాగుతుందన్నారు. రాబోయే ఎస్ఐఆర్ షెడ్యూల్‌ను దృష్టిలో ఉంచుకుని, ఇదే విధమైన కట్టుదిట్టమైన కార్యాచరణ కొనసాగించాలని, త్వరలోనే మన జిల్లా ఎస్ఐఆర్ నివేదికలో మొదటి స్థానానికి చేరుకునేలా కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సంబంధిత అధికారులకు, సిబ్బందికి పిలుపునిచ్చారు.

# రెక్కలు విప్పుతున్న "రేషన్ బియ్యం" దందా..!?

**గద్వాలలో జోరుగా అక్రమ బియ్యం దందా..!**

**అధికారులకు తెలిసినా పట్టించుకోవడం లేదనే ఆరోపణలు...!!**

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 3(ప్రభాత ఉదయం)**




జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో రేషన్ బియ్యం అక్రమ రవాణా యథేచ్ఛగా కొనసాగుతున్నదనేది బహిరంగ రహస్యంగా మారింది. అధికారులకు తెలిసినా పట్టించుకోవడం లేదని ప్రజల నుంచి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గద్వాలలో మొత్తం 24 రేషన్ దుకాణలున్నాయి. లబ్ధిదారుల నుంచి , రేషన్ దుకాణాల నుంచి సేకరించిన బియ్యాన్ని రహస్య ప్రాంతాల్లో నిల్వచేసి అదనుచూసి పోలీసులు, పౌరసరఫరాల అధికారుల కళ్లు కప్పి బొలేరో, వ్యాన్లలో తరలిస్తున్నారు. కర్ణాటకలో మన బియ్యానికి మంచి డిమాండ్ ఉండటంతో బియ్యం నిల్వ కేంద్రాలను నుంచి ఆటోలు, మినీ వ్యాన్‌లు, బొలేరో వాహనాల్లో నింపి, కర్ణాటకలోని రాయచూర్, వనపర్తి ప్రాంతాలకు తరలిస్తూ తరలిస్తూ అక్రమార్జన చేస్తున్నట్లు సమాచారం. రేషన్ బియ్యం అక్రమ దందాపై పోలీసు, రెవెన్యూ, పౌరసరఫరా అధికారులకు తెలిసినా చూసీ చూడనట్లుగా వదిలేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పేద, మధ్య తరగతి వర్గాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆహార భద్రత కార్డులు జారీ చేసి వారికి ఆసరాగా ఉండేందుకు రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్నది. పేదల ఆకలి తీర్చాలనే ఆశయంతో పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం పక్కదారి పడుతున్నా పట్టించుకునే నాథుడే లేకపోవడం విమర్శలకు తావిస్తోంది. అధికారులు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా రేషన్ బియ్యం అక్రమ రవాణాను అడ్డుకోలేకపోతున్నదని పలువురు భావిస్తున్నారు.రేషన్ దందాను అరికట్టడానికి రేషన్ దుకాణాల్లో ఈ పాస్, బయోమెట్రిక్ విధానం అమల్లోకి వచ్చినా ఫలితం లేకుండా పోతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రేషన్ దందాను అరికట్టాల్సిన సంబంధిత అధికారులు మొక్కుబడి దాడులు చేస్తున్నారే తప్ప నిర్దిష్టమైన చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనప్పటికీ రేషన్ బియ్యం అక్రమ దందాను సంబంధిత అధికారులు కట్టడి చేయడంలో విఫలమవుతున్నారనే ఆరోపణల్లో నిజం లేకపోలేదు.దందా నిర్వహించే అక్రమార్కుల సంఖ్య కూడా పెరుగుతుండడం కూడా కేసులంటే వారికి భయం లేదన్న విషయం స్పష్టమవుతోంది.

# వ్యవసాయ అనుబంధ పరిశ్రమల ఏర్పాటుతో అభివృద్ధి

**గద్వాల అసెంబ్లీ కాంగ్రెస్ ఇంచార్జ్ సరిత... పరిశ్రమల ఏర్పాటుతో ఉపాధి: హనుమంతు నాయుడు**

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 3 (ప్రభాత ఉదయం)**

గద్వాల మండలంలోని బస్రాచెర్వు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీలక్ష్మీ రైసు మిల్ ప్రారంభోత్సవం శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రైస్ మిల్ లో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి సరిత, నాయకులు, బీఅర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ బాసు హన్మంతు నాయడు, నాయకులు వేరువేరుగా పాల్గొన్నారు. రైస్ మిల్ యాజమాన్యం బ్రహ్మేశ్వర్ రెడ్డి , సుధాకర్ రెడ్డిలకు శుభాకాంక్షలు తెలిపారు.





రైస్ మిల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్, మాజీ జెడ్పి చైర్మన్ సరిత, నియోజకవర్గం బి.ఆర్.ఎస్ ఇంచార్జ్ హనుమంతు నాయుడు

అధునాతన టెక్నాలజీతో రైస్ మిల్ ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు వెల్లడించారు. అన్నదాతల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన రైస్ మిల్లును రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు ఆకాంక్షించారు.

# మహనీయుల జయంతి ఉత్సవాల జనగామ జిల్లా కమిటీ

**డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ. ఏకగ్రీవం**

**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 03(ప్రభాత ఉదయం):**

డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల జనగామ జిల్లా కమిటీ ని శుక్రవారం స్థానిక ధర్మకంచ అంబేద్కర్ సంఘం కమ్యూనిటీ హాల్ లో ఏకగ్రీవం ఎన్నుకున్నారు. అధ్యక్షులు: – గద్దల కిషోర్ కుమార్ గౌరవ అధ్యక్షులు :– బొట్ల శేఖర్ ఉపాధ్యక్షులు :– నక్క సురేష్,సుద్దాల కుమారస్వామి,వాంకుడోత్ అనిత, జేరుపోతుల ఉపేందర్ ప్రధాన కార్యదర్శి: – ఊడుగుల సాగర్, కార్యదర్శులు;– గంగారబోయిన మౌనిక, మచ్చ కుమార్,జేరిపోతుల శ్యామ్, గజవెల్లి ప్రతాప్ కార్య నిర్వాహక కార్యదర్శులు:– యాసారపు కరుణాకర్, గొంగళ్ల రామకృష్ణ, బొట్ల రమేష్, కోశాధికారి:– కందుకూరి ప్రభాకర్, ఇతర పలు కమిటీల తో ఉత్సవ కమిటీని నిర్వహించారు. ఈ కమిటీ డాక్టర్ రాజమౌళి , డాక్టర్ పిఎస్ సుగుణాకర్ రాజు, ఉడుగుల కిష్టయ్య, మేడ శ్రీనివాస్, మల్లిగారి రాజు, పానుగంటి సువార్త, రామగళ్ళ విజయ్ కుమార్, సజ్జ దుర్గాప్రసాద్, పార్ణంది వెంకటస్వామి, నిర్మల రాములు, గిరిమల్లె రాజు, కన్నారపు శివశంకర్, తిప్పారపు విజయ్ కుమార్, కన్నారపు ఉపేందర్, రాగళ్ల ఉపేందర్, పత్రి నరసింహులు, ఇనుముల నర్సయ్య, తదితరులు ఇతర వివిధ, దళిత, ప్రజా, గిరిజన, బహుజన సంఘాల, నేతృత్వంలో మహనీయుల ఉత్సవ కమిటీని ఎన్నుకున్నారు.



జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గద్దల కిశోర్ కుమార్



జయంతి ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షుడు బొట్ల శేఖర్